విశాలాంధ్ర

మత తత్వవాదులను ఎక్కడవున్నా ప్రతిఘటించడమే ఇండో-పాకిస్తాన్ దృఢతర మైత్రికి ఏకైకమార్గం

కాశ్మీర్ నుండి అమెరికన్ పరిశీలకులను బహిష్కరించాలి

ఉభయ ప్రభుత్వాల, ప్రజాస్వామికవాదుల మహత్తర బాధ్యత

భారత-పాకిస్తాన్ దేశాల చరిత్రలో ఇదివరకెన్నడూ జరుగని విధంగా ఉభయ ప్రభుత్వ ప్రధానులు పరస్పరం సంప్రదించుకుని, సముచితనిర్ణయాలను కావించుకున్నారు. వారిద్దరూ రూపొందించిన నూతన విధానం, భారత పాకిస్తాన్ కాశ్మీర్‌లలోని ప్రజాస్వామికవాదుల కెంతో హర్షదాయకమైనది. కాని కాశ్మీరు సమస్యవల్ల ప్రధాను లిద్దరూ అవలంబింప దలచుకున్న సముచిత నూతన శాంతియుత విధానానికి విఘాతం కలిగించవలెనని భారత పాకిస్తాన్, కాశ్మీర్ లలోని మతతత్వశక్తులు ప్రవర్తిస్తున్నవి. ఇవేకాక మొదటినుండి సామ్రాజ్యవాద శక్తులు గండకత్తెరవలె నుండనేవున్నవి. ఎక్కడ ఏ రూపానవున్నా ఇట్టి అభివృద్ధివిరోధకశక్తులను ప్రతిఘటించవలసిన ఆవశ్యకత ప్రతి ప్రజాస్వామికవాదిపైన వున్నది. ఈ శాంతియుత పరిష్కార మార్గాని కాటంకంగా పరిణమించే శక్తులనే కాక, కాశ్మీర్‌లో అనవసర జోక్యం కలగచేసుకుంటున్న సామ్రాజ్యవాదులను మొగ్గలోనే త్రుంచవలసిన బాధ్యత భారత - పాకిస్తాన్ కాశ్మీర్ ప్రభుత్వాలది.

పాకిస్తాన్ ప్రధానమంత్రి మహమ్మదాలీ న్యూఢిల్లీ విడిచి కరాచీ వెళుతూ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు: "భారత, పాకిస్థాన్ దేశాల శాంతి, అభ్యున్నతులకోసం, ఈ రెండు దేశాల ప్రజలక్షేమం కోసం, ఇంతవరకూ జరిగినదంతా విస్మరించండి. ఒక నూతనయుగం, ఒక కొత్తతరం ఉదయిస్తుందని మనం ఆశిద్దాము. భారత, పాకిస్థాన్ దేశాల భవిష్యత్ కోసం మనం ఎదురుచూద్దాము. వైమనస్యాలు, మనస్పర్థలు, పొరపొచ్చములు లేకుండా పోవుగాక."

ప్రజాస్వామిక వాదులకు హర్షదాయకం

పాకిస్తాన్ మంత్రి వ్యక్తం చేసిన గాఢస్నేహభావం ఆయన వ్యక్తిగత వాంఛ మాత్రమే కాదు. భారత పాకిస్తాన్ దేశాల ప్రధాన మంత్రులు చర్చించి అవలంబింప దలచుకున్న ప్రధాన దృక్పథాన్ని శ్రీ మహమ్మదాలీ ప్రకటన వ్యక్తం చేస్తోంది. ఈ దృక్పథం ప్రధాను లిద్దరూ కావించిన సంయుక్త ప్రకటనలో స్పష్టంగా గోచరిస్తోంది. "ఈ ఉభయ దేశాలలోను ఒక దేశంపై ఇంకొక దేశం పత్రికలలో, రేడియోలలో ప్రకటనలలో వ్యతిరేక ప్రచారం ఎదురు చేసినా, అట్టి ప్రచారాన్ని ప్రధాన మంత్రులిద్దరూ హర్షించజాలరు."

ఇదివరకు భారత - పాకిస్తాన్ దేశాలమధ్య 'చెడ్డరోజులు' వచ్చాయి అస్పష్టం కూడా ఈ ఇరుదేశాలలోని ప్రజలలో హెచ్చు మంది, భారత - పాకిస్తాన్‌లకు నిష్కల్మష స్నేహ బాంధవ్యమే స్థిరపడవలెనని మనసారా కాంక్షిస్తూ వచ్చారు. ఇప్పుడు ఢిల్లీ సమావేశంలో ఉభయదేశ ప్రధానులకు కుదిరిన కలయికను, వారు కావించిన సంయుక్త ప్రకటనను, మొదటినుండీ స్నేహాన్ని వాంఛిస్తున్న వారు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు. భారతదేశ విభజనానంతరం అనవసరంగా ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య 'కలత' జనించింది. అట్టి కలతను, మనస్పర్థను

ఇ. యం. యస్. సంబంధ్రిసాద్

న్యూఢిల్లీ సమావేశనిర్ణయం సముద్ర తరంగాలు ముసికిని కొట్టివేసినట్లు, ఉద్దుకు తరిమివేయగలదని ప్రజలు ఆశిస్తున్నారు.

గత సంవత్సరం పెకింగ్‌లో జరిగిన శాంతిమహాసభలో భారత - పాకిస్తాన్ ప్రతినిధులు వివాదగ్రస్తమైన ప్రతి సమస్యను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోవలసివుంటుందని కావించిన సంయుక్తప్రకటనవల్ల ఇండియా, పాకిస్తాన్ దేశాలలోని ప్రజాస్వామిక వాదులు నిండు హర్షాన్ని ప్రకటించారు. వారు ఈ ఉభయ దేశాల ప్రతినిధులు వ్యక్తం చేసిన పవిత్రాశయం ఈనాడు ఈ ఇరు ప్రభుత్వాల విధానాలుగా స్వీకరింపబడడం ప్రజాస్వామిక వర్గాలవారికెంతో హర్షదాయకం.

సముచిత సమయోచిత నిర్ణయం

"కాశ్మీరు సమస్యా పరిష్కారానికి" కాశ్మీరును మూడు ముక్కచెక్కలుగా చేసి, కాశ్మీరు లోయను ప్రత్యేక స్వతంత్ర ప్రాంతంగా చేయాలనే ప్రతిపాదనల నెరుపుమాత్రం కొనసాగనీయమని భారత పాకిస్థాన్ ప్రభుత్వ ప్రధానులు స్పష్టంగా ప్రకటించారు. ఇంతమాత్రమే కాక వారిద్దరూ ఒక అంగీకారానికి వచ్చారు. కాశ్మీర్ భవిష్యత్ నిర్ణయించేటప్పుడు, ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలకు కలవని చెప్పబడుతున్న "హక్కుల దృష్ట్యా కాక," "కాశ్మీర్ ప్రజల యథేచ్ఛను"సారం కాశ్మీర్ జనవాక్య దృష్ట్యా ఈ సమస్య పరిష్కరింపబడాలని ఇద్దరూ అంగీకరించారు. జనవాక్యసేకరణ జరుగుతున్నప్పుడు కాశ్మీర్ ప్రజల జీవితంలో ఎట్టి అశాంతిని కలగనీయరాదని, నిర్ణయింపబడింది.

ఈ సందర్భంలో ఒక అతి ప్రధాన విషయాన్ని పేర్కొనవలసి వుంది. "కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి" తన స్వంత ప్రయోజనార్థమై ఆసియా సంతతినీ కలవరింపజేసే సామ్రాజ్యవాదం కలగచేసుకోరాదని, అట్టి ప్రయత్నాలను నిరోధించాలని ఉభయప్రధానులు స్పష్టమైన ఒక అంగీకారానికి వచ్చారు. ఈ నిర్ణయం భారతదేశ పాకిస్తాన్, కాశ్మీర్‌లలోని ప్రజాస్వామిక వాదులు ఎంతో మెచ్చుకోతగినది.

ఇండో - పాకిస్తాన్ వ్యవహారాల చరిత్రలో, ప్రత్యేకం కాశ్మీర్‌నుగురించి చేసిన ఇట్టి సబలతనిర్ణయం "సామ్రాజ్యవాదుల ఎత్తుల" నిక కొన సాగనీయనట్టిది.

సామ్రాజ్యవాదుల కుట్రలను గ్రహించారు

కాశ్మీర్ సమస్య ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య వొక వివాదగ్రస్త సమస్యగా పరిణమించినప్పటినుంచీ, ఎవరి లాభాలను వారు దృష్టిలో వుంచుకొని ఈ రెండు ప్రభుత్వాలవాత ఆంగ్లో - అమెరికన్ కనుసన్నలలో మెలగుతున్న ఐక్యరాజ్యసమితికి, కాశ్మీరు వివాదాన్ని వప్పగించారు.

కాని ప్రత్యక్ష అనుభవం వేరొక విధంగా రుజువుచేసింది. కాశ్మీర్ సమస్య ఏకపక్షికి, కాదు కాశ్మీర్‌నకు కూడా శ్రేయోదాయకంగా పరిష్కరింపబడక కేవలం తమ ప్రయోజనం, ఆధిపత్యం కోసమే దీనిని సామ్రాజ్యవాదులు ఉపయోగించుకుంటున్నారని, ఇండియా - పాకిస్తాన్ ప్రభుత్వాలు గ్రహించాయి. జమ్మూ కాశ్మీర్ లను పొందాలనే ఇండియా - ప్రభుత్వం కాశ్మీర్ సమ

[మిగతా 6 వ పేజీలో]

కథానిక

ఇంతదూరం వచ్చావాతల్లీ!

ఏసు

చూరు భూమికి దించుకపోతుంది. రచ్చమని కొడుతున్న జడికి గుడిక, తుక్కిరుంచంలా ఊగుతూంది. తుక్కిమంచంమీద దానయ్య కొప్పుకుంటూ మాట్లాడుతున్నాడు. వెంకమ్మ నేలమీద గోనె పరచుకొని 'ఊఁ ఊఁ' అంటుంది. తుక్కిలోకి దిగబడిన దానయ్య "ఇంకెంతకాలం బ్రతకను దేవుడా" అన్నాడు. వెంకమ్మ మనుకుతుంది నీరసంగా. ధాన్యం బస్తాల్లో చెలగాటలాడుతున్న ఎలక, పిల్లిని చూడగానే చటుక్కున దాక్కుంది. పిల్లి ఎలకకోసం ఎదురు చూస్తుంది. నాలుకతో ఎర్రటి పెదాలు తడుముకుంటూ. దానయ్య 'ఇంకెంతలే ఎదవ బ్రతుకు' అని నిట్టూర్చేడు. వెంకమ్మ మూలుగు శ్రుతి తప్పడంలేదు; బయట చిన్న చిన్న చినుకుల్లో చీదరగాలి ప్రభావం ఎక్కువగానే ఉంది; కీచురాళ్ళ గోల మింగేసింది. కొబ్బరి చెట్లు గయమని ఒకటే గోల. వెంకమ్మ నేలకు ముడుచుకుంది. దవళ్ళు ఊపేస్తుంది చలి. గిట్ట కరుస్తూన్న పళ్ళు కొట్టుకుంటున్నాయి. తుక్కిలో దానయ్య గోల ఏదో సరిగ్గా వినిపించడంలేదు. 'కరమం, కరమం అంటుంది వెంకమ్మ ఆప్రయత్నంగా.

దానయ్య, గోదావరి తల్లి కాగలించుకొని ఒడిలో పాలిచ్చి పెంచే కోనసీమలో కండలు కరిగించి పనిచేసే రైతుకూలి. రైతుకూలిగానే ఉండిపోవాలని తను అనుకోలేదు. కాలం రైతుగా పోయిగా బ్రతుకుదామనుకున్నాడు. అది ఒక ఆశగానే ఉండిపోయింది. దానయ్యను చిన్నప్పుడు వాళ్ళయ్య కాపుగారి దూడలు మేపడానికి పెట్టేడు. కాపుగారి దూడలు మేపుతూనే తనూ పొలం పండించాలని చకలు గుద్దుకుండేవాడు. అయ్య అమ్మ కాలంచేసిం తరువాత కాపుగారికి పూర్తిగా బానిస అయ్యేడు. పగలల్లా దూళ్ళతో ఉండేవాడు. రాత్రుళ్ళు దూళ్ళ పాకలోనో, డొక్కల అటక మీద పడుకుండేవాడు. ఏదో దొరికింది అనడం తప్ప మరే ఆశలేదు. గొడ్లు కాస్తూనే పెద్దాళ్ళు ఆరకలు కట్టినపుడు వాళ్ళ కాళ్ళు పట్టుకొని నాగలి కాస్త లెక్క పట్టుకొని సంబర పడేవాడు. పెద్దాడయ్యేడు పెళ్ళయింది. గరువు మీద పాకేసి వెంకమ్మతో కాపురం పెట్టేడు. పెళ్ళితో, బ్రతుకులో ఇంకా ఎంతో తీపి ఉందని గ్రహించేడు. సంతోషాన్ని కొల్లగొట్టి అనుభవించాలనుకున్నాడు. తప్పకుండా తనూ పొలం చేయాలి అనుకున్నాడు. కాని ఇప్పుడు తానొక పాలేరు. దొరసానమ్మగారికి నీళ్ళూ పాలు అందించడం, పిల్లల్నెత్తుకోడం దగ్గర్నుంచీ సంతకెళ్ళడంవరకూ, అవసరమైతే అరకట్టి పొలం పనులన్నిటి వరకు తన చేతులు ఉండవలసిందే. అంటే రోజులో అన్ని గంటలూ తను పనిచేస్తూనే ఉంటాడు. దానయ్య పెద్దాడయిం తరువాత మిగతా పొలేరును మాన్పించి పనంతా దానయ్యమీదే పెట్టేడు. దానయ్య అమాయకంగా ఏదోహాదా అనుభవిస్తున్నట్టు గర్వపడేవాడు.

రోజులు గడిచేకొద్దీ తనకుటుంబం పెద్దదయింది. వెంకి కుశలవుల్లాంటి ఇద్దరు పిల్లల్ని కన్నది. వాళ్ళూ రాను రాను పెద్దాళ్ళయ్యారు. దానయ్య ఇంకా పాలేరే. వెంకి ఊడ్పుల కెళ్ళేది. కలిగినవారి సేవచేసినా ఎప్పుడు కడుపు బాధ ఒక్కలాగనే ఉంది. దానయ్య వెంకి ఆలోచించేరు, ఎలాగైనా కామందుగారి పొలమే కొంచెం కౌలుకుఅడిగి చేదామని అనుకొన్నారు. ఈ ఆశ చాలకాలంనుండి దానయ్య మనస్సులో ఉరకలు వేస్తున్నా వెళ్ళి గక్కడానికి జడుస్తున్నాడు. కాపుగారు మంచివారే. తన్నెంతో ప్రేమతో పిలిచి పని చేయించుకుంటాడు. అమాయకంగా, తనూ పని స్వతంత్రంగా చేసుకుంటానంటే తప్పేమౌనని బాధ పడుతూండేవాడు నోరు మెదిపేవాడు తన ఆశ చెబుదామని. నోరు వెగిలి మాటవరయేది.

ఆ రోజు వెంకి బాగా చీవాట్లు పెట్టించి సంసార పక్షంగా, ఇంత మెత్తనైతే ఎలాగనని, దానయ్యలో శక్తిని రెచ్చగొడుతూ. కాని ఇంకా దానయ్య "అదికాదని" నసిగేడు. వెంకి పూసగుచ్చినట్టు ఎలా బాగు పడాలో చెప్పింది. వెంకి చెప్పిన మాటలు కడుపులో దాచుకున్నాడు. సమయంచూచి వెళ్ళి గక్కడానికి. కామందు చుట్ట పొగ గాలిలో వదుల్తూ కుర్చీలో ఏకాంతంగా ఆలోచిస్తున్నాడు. సమయం, అనుకొని దానయ్య అరుగు క్రింద నిలబడ్డాడు తడుముకుంటూ. కామందే పలకరించేడు 'ఏరా దానయ్య మీ బుడ్డోళ్ళను పనుల్లో పెట్టలేదు' అని. దానయ్య నవ్వి ఊరుకున్నాడు 'వచ్చే ఏడాదినుండి చేను చేద్దామనుకుంటున్నానండి సొంతంగా' అన్నాడు వాళ్ళన్నీ నొక్కి పెట్టుకుంటూ. "ఇక్కడ పనో" అని వెకిలిగా నవ్వేడు కామందు. జవాబుకు తడబడుతూ "మా బుడ్డోళ్ళికక్కడ పెడతానండి" అన్నాడు. "చూద్దాంలే" అన్న సమాధానం విని వెళ్ళిపోయాడు.

చంకలు గుద్దుకున్నాడు. అమాయకపుగుండెల్లో సంతోషంనిండిపారింది వెంకితో చెప్పేడు తనూ కమతం చేస్తానని. కుర్రకుళ్ళు పెద్దాళ్ళయ్యేరు. అదొత్త సంవత్సరం తన బ్రతుకిక్క పెద్దాడిని కాపుగారికి వప్పజెప్పేడు. తను రెండెకరాలూ కమతానికి తీసుకున్నాడు. కామందు ఉదార బుద్ధిని మెచ్చుకున్నాడు పదిసార్లు కాస్త ఇంట్లో దొరసానమ్మ దానయ్యపైపు కొర కొర లాడుతూ చూచేది దానయ్య ఇంకా ఇంట్లో చాకిరీ చేస్తూనే ఉన్నాడు. కామందుగారి దయ పొందాలని. తనకు ప్రతీదీ ఎలాచే ఎనిమిది బస్తాలు వస్తూనే పెద్దాడికి మూడు బస్తాలు వస్తాయి ఇక తన ప్రజ్ఞకొద్దీ పండించి శిస్తు ఇచ్చి మిగిలించుకుండేదే తనఆస్తి; సర్వస్వం

ఆ సంవత్సరం చిన్నాడితో సహా తల్లిముగ్గురూ పొలంలోపడి పనిచేసేరు గోదావరి తల్లి మళ్ళీ వచ్చేవరకూ నీరు కోసం తహ తహ లాడాలి. పొలం దున్నేడు. గట్లు పాడిచేడు. మడి సిద్ధమయింది. దమ్ము చేసేడు. మన పొలం మన పొలం అని చెప్పుకుంటూ కష్టపడి పనిచేసేరు. ఆకుమడి కట్టేరు. గూళ్ళతో అందని నీరు తోడుకున్నారు. ఆకు ఎదిగింది. కాలువలు కట్టేసేరు. తిరిగి కాలవ త్వరగా రాలేదు. ఆశంతా ఎండిపోయింది. కష్టం వృథా అయింది. మళ్ళీ పొలం పని పూర్తిచేసేరు కష్టపడి. వెంకి మెళ్ళో ఉన్న పీసంకూడా పెచ్చించి ఆకుకొని ఊడ్చేసేరు. అంటే నాట్లుకూడా అయ్యేయి. పొరుగువాళ్ళ సాయంకాలపనులు చేసుకోగలిగేడు. కాని ఫలితం దక్కలేదు. పంట దక్కలేదు. మొత్తానికి బస్తాలు చేతికి వచ్చేయి. కిస్తుఇవ్వాలి అంటుంటే. ముఖం దాచుకుపోయింది. బాధ్య తీసుకు పోయేయి, కామందు చేవాట్లు పెట్టేడు 'నీ అబ్బ యిస్తాడ్రా ధాన్యం' అని, ఎలాగో మళ్ళీ కష్టంతేసి పండించి తీర్చుకుంటానన్నాడు. బ్రతిమాలుకున్నాడు. దొరసానమ్మగారు పొగుచుకు వచ్చింది అవరానిమాట్లంటూ. పెద్దాడికి కొలవ్వలసిన మూడు బస్తాల ధాన్యమూ కొలవలేదు. తనూ పొలం పనులుకుని బాకీ తీర్చవలసి ఉంది, రైతు, కూలురైతవుతున్నాడు. కూలురైతు, రైతుకూలి అవుతున్నాడు. ఇట్టాంటి రోజుల్లో పరిస్థితుల్ని అధిగమించి కష్టంచేసి పైకొద్దామనుకొని మొదలు విరిగిన చెట్టులా ఇంట్లో కూళ్ళండిపోయేడు దానయ్య.

"ఛా ఎంత చాకిరి చేసినా ఇంతే ఇక ఆళ్ళ కొలువే వద్దు," అన్నాడు దానయ్య. మళ్ళీ కామందుగారిదగ్గరే జీతానికి కుదరమంది వెంకి. తనిక అలా వెళ్ళనలుచుకోలేదు. కాని కడవడం కూడా కష్టమే ఎలాగు? పెదగాజుగారి దగ్గరకు వెళ్ళేడు జీతానికి పెట్టుకోమని, "నువ్వాదుకుగా, యీ బుడ్డోణ్ణి పంపగూడదూ" అన్నాడు తనంతపెద్దవాణ్ణి జీతానికి పెట్టుకుంటే కంటే చిన్నాడితో చాకిరీచేయించుకొని తక్కువ జీతం ఇవ్వొచ్చు. అప్పట్నించీ కాపుగారి దగ్గర పెద్దోడు, రాజుగారి దగ్గర చిన్నాడు ఊడిగం చేస్తున్నారు. వెంకమ్మ తనూ కూలి చేస్తున్నారు.

దానయ్య మనుపటికంటె ఇప్పుడు బాగా కృంగిపోయేడు. అయిదు సంవత్సరాల్లో పూర్తిగా దేహధార్ఢ్యం పోయింది పోషణలేక. వెంకమ్మ అంతే పెద్దాడికి ఇవ్వవలసిన జీతపు ధాన్యం దానయ్య బకాయిలో జమకట్ట బడుతుంది. పెద్దాడు, చిన్నాడి కంటె అమాయకుడు. ఓపిగ్గా పనిచేసేవాడు. ఇట్లా కాని భాదలు వచ్చిపడ్డాయి. ఏప్రిల్ మే నెలల్లో దానయ్యకు కొంచెం పరుగు దొరుకుతాయి. జూలై ప్రాంతంలో మొదలూ - వెళ్ళాలకు కొంచెం పని ఉంటుంది. కామందులు నడుదువస్తే తరువాత అలస్యంగా నట్లు మొదలెట్టే పడకటి జిల్లాకు కడుపు చేత్తో పట్టుకుపోవడం, పని దొరికితే కద్దు, లేకపోతే లేదు మళ్ళీ కోతల వరకూ పస్తులు తప్పవు మూడు నెలలు కనీసం తాటిబళ్ళు తిని బ్రతకవలసి ఉంది. ఇలా దానయ్య కుటుంబ మొక్కటే కాదు. అక్కడ రైతు కూలి బ్రతుకంతయింది. కడుపు నిండ తట్టుకోలేక కొందరు కొబ్బరి చెట్లెక్కి కాయలు దించి కడుపు నింపుకుంటారు. కొందరు తంగా కిష్పిగారి దొంకతిరిగా కామందుల వెనకాల ఆరోజు రాత్రి కాపుగారు, రాజుగారి పెద్దబ్బాయిని గరువుమీద బాదినట్టుగా ఊళ్లో పొక్కింది. పార్టీల వాళ్లు బుసలుకొడుతూ మంతనాలు జరుపుకుంటున్నారు. రాబోయే రామరాజ్యంగా కి విభీషణులు రాత్రంతా ఊళ్లో తిరిగి చిచ్చు పెట్టేరు. ఆ రాత్రే పెద్దాడు, చిన్నాడు, దానయ్య, వెంకమ్మ అందరూ కూచుని భావి గురించి కథలల్లుకొని సంతోషపడ్డారు. వెంకమ్మ నాలుగు రాళ్లు ఉన్నప్పుడే పెళ్ళి అని పెద్దాడి పెళ్ళి ప్రస్తావన తెచ్చింది. పెద్దాడు ఇది సమయం కాదని తల్లిమాట నెగ్గించలేదు.

తెలతెల్లవారుతుంది. ఎవరి పరికి వాళ్లు వెళ్లిపోయేరు. దారిలో పెద్దాణ్ణి చిన్న రాజుగారి పొలేరు అనవసరంగా బడిత దెబ్బలకు గురి అయ్యేవారు. తాటిపళ్ళ కాలంలో దరిద్రదేవతనుండి రక్షించబడ్డామనుకుంటే, కలరా మహమ్మారి దేవతలకు ఎరవడంకూడా మామూలే. ఇది ఇలా జరుగుతూనే వుంది.

ఈ సంవత్సరం ఊళ్ళవలకు పగిమాడి కావాలంటే వందమంది హాజరయ్యారు. పదిహేను రోజుల్లోనే కోతసీమంతా ఆశ్చర్యంగా పచ్చబడింది ఇక ఏ పనైనా పొట్టతిండా కూడు దొరికితే సాధించగలరనడానికి వేరే నిదర్శనం అవసరంలేదు. పెద్దాడు తప్పకుండా కామందుని తన ధాన్యం అడుగుదామనుకున్నాడు. అడిగేడు; కాని సమాధానంలేదు. సూటిగా ఎంచి తిరిగి అడుగలేదు. ముఖం కందగడ్డలా చేసుకొని ఊరుకున్నాడు. అక్కడ ముప్పైఏళ్ళ నుండి మొదలు తిరగని కామందుల మధ్య పార్టీలున్నాయి మీసాలు దువ్వుకొని బుసలు కొట్టుకుంటూ రోషాలు మీదచేసుకుని కత్తులూ కర్రలూ రాపాడడం పరిపాటయింది. ప్రత్యేకం ఈ పార్టీలు నివురుగప్పిన నిప్పులా ఉంటూనే ఉన్నాయి. పొరలు కమ్మిన కళ్ళు బళ్లు నొక్కళ్ళు చూచుకోలేకపోయేయి. కాళ్ళకు దురద పట్టింది ఈ సంవత్సరం పార్టీలు తలలెత్తేయి.

పెద్దాడు ఆరోజు కామందుగారిని తన ధాన్యం ఇమ్మని గట్టిగా అడగదలచుకున్నాడు. కనుపించి తన ధాన్యం ఇమ్మని సూటిగా అడిగేడు. నవ్వుతూ కామందు "తీసుకోరా పదిబస్తాలు, నేనెప్పుడు కాదన్నాను నీకు" అన్నాడు. దానితో పెద్దాడు చల్లబడి పోయేడు. "అయితే నువ్వు రాజోళ్ళి గొడ్లుగాని ఈ పక్కకు వచ్చేయి కాళ్ళు తెగనరుకు తరవాత నేలా చుకుంటాను" అన్నాడు. పెద్దాణ్ణి ఉద్రేక పరచి ఏదో మాట్లాడేడు సాయంత్రం వరకు. ఎప్పుడూ ఇంత ఆవ్యాయంగానూ, ఇంతసేపూ మాట్లాడలేదు. సాయంత్రం కొట్లోంచితీసి పదిబస్తాలు ఇచ్చేడు. సంతోషంగా ఇంటికి తీసుకు వెళ్ళేడు

వెంకమ్మ ముఖం విచ్చింది. "ఆ కామందు ఎప్పుడూ మంచోళ్ళే" అన్నది దానయ్య తలవంకించేడు పెద్దాడు చిరునవ్వుతో వేడు పెద్దాడు బయటికి వెళ్ళి తరువాతి గుడిసెముందు బడి ఆగాడు చిన్నాడు తనకు రాజుగారిచ్చిన పన్నెండు బస్తాలూ తెచ్చేడు. అన్నకోసంకూడా వస్తున్న వరాలకు సంతోషించేరు ఇంటెల్లపాది. మహాలక్ష్మి తనకు తానే వాళ్లింటికి వచ్చినట్టుగా ఉబలాటపడ్డారు. ఉన్న పాటిగా అందరికీ కడుపునిండినట్టయింది. ఇల్లు ఇల్లంతా ధాన్యం. చిన్నాడి భార్యా మరక్కడ పెడతారు. కామయ్యగారింటికి ఇచ్చేరు.

అర్థరాత్రి కాపుగారు, రాజుగారి పెద్దబ్బాయిని గరువుమీద బాదినట్టుగా ఊళ్లో పొక్కింది. పార్టీల వాళ్లు బుసలుకొడుతూ మంతనాలు జరుపుకుంటున్నారు. రాబోయే రామరాజ్యంగా కి విభీషణులు రాత్రంతా ఊళ్లో తిరిగి చిచ్చు పెట్టేరు. ఆ రాత్రే పెద్దాడు, చిన్నాడు, దానయ్య, వెంకమ్మ అందరూ కూచుని భావి గురించి కథలల్లుకొని సంతోషపడ్డారు. వెంకమ్మ నాలుగు రాళ్లు ఉన్నప్పుడే పెళ్ళి అని పెద్దాడి పెళ్ళి ప్రస్తావన తెచ్చింది. పెద్దాడు ఇది సమయం కాదని తల్లిమాట నెగ్గించలేదు.

తెలతెల్లవారుతుంది. ఎవరి పరికి వాళ్లు వెళ్లిపోయేరు. దారిలో పెద్దాణ్ణి చిన్న రాజుగారి పొలేరు అనవసరంగా చేయిచేసుకోబోయేడు. కాని విపరీతం జరగలేదు.

మధ్యాహ్నం గుడిదగ్గర పెద్ద కోలాహలం వినిపించింది. పిట్టగోడ కడుతున్న తాపీ పనివాళ్ళు పారిపోయేరు. క్షణంలో గుడిదగ్గర కర్రలేకాదు, కత్తులు, బళ్ళెంలూ, బరిసెలూ రాపాడుతున్నాయి. ఊళ్లోనుంచీ పంచలు బిగకట్టి ఒకళ్ళమీదికి ఒకళ్ళు ఉరుకుతున్నారు. ఊరంతా భయంతో నిండిపోయింది.

చిన్నాడు దూరంనుంచి కాపులా ముందుకు ముందుగా ఉరుకుతూ వస్తున్న అన్నయ్యను చూచేడు తన కామందుప్రక్క కత్తిపట్టుకుని ఉన్నట్టు క్షణంక్రితం కామందుకు మాటిచ్చినట్టు. అన్నయ్యను చూడగానే మరిచిపోయేడు. "అన్నయ్యా!" అని గట్టిగా అరచేడు. ఎరుగుగా నేలకొరిగి నూరగలు కక్కుతున్న కామయ్యమామను చూచి భయంతో ఆగిపోయి పిచ్చెత్తినవాళ్లాగు చూస్తున్నాడు. కామయ్యమామకోసం వంగేడు. కామయ్యమామ ప్రాణంకోసం పెనుగులాడుతూ నాలుక ఊపుతుంటే చుట్టూ పేరుకుంటున్న రక్తాన్నిచూచి బిత్తరపోయాడు. కత్తి జేతిలోంచి జారిపోయింది ఏరుగ్గాడ్డుడికో అదను దొరికింది. చిన్నాడి వీపు మీద బల్లెం గుచ్చుకుంది "అన్నయ్యా" అని పొలికేకతో తలవెనక్కెత్తాడు. అన్నయ్య కామందు విసిరిపారేసం చేస్తున్నాడు. ప్రక్కనే అన్నయ్య కనిపించేడు. ఆఖరిసారిగా "అన్నయ్యా" అని దించుకపోతున్న గొంతుతో పిలిచాడు. భ్రాతృహృదయం కళ్ళు తెరచి చూచింది. "ఒరే తిమ్మడూ" అని పరుగెత్తుకువచ్చి కౌగిలించుకొని ఒళ్ళోకి తీసుకున్నాడు. క్షణంలో ఒళ్లోవున్న తమ్ముడితోసహా క్రిందికి ఒరిగేడు. చూలుక్కూటూ పెద్దాడి ప్రక్కలోంచి నీళ్లొస్తుంది.

దానయ్య, వెంకమ్మ నిలువునా కూలిపోయేరు. ప్రక్కనున్న కామయ్య భార్యగోల, పిల్లకాలవ అవతల వున్న లచ్చమ్మ భర్తకురించి గోల, దానయ్య వెంకమ్మ పిల్లలకురించి గోల. గయ్యమంటున్న కొబ్బరిచెట్ల గాలి విసురంగా శ్రుతిపాడుతుంది. తుక్కిమంచంలో కూలి కణుపుతున్న దానయ్య. నేలమీద ముడుచుకు గొణుక్కుంటున్న వెంకమ్మ నీళ్లయినా నోటిదెట్టకుండా కృంగిపోతున్నారు. బయట చీకటిలో ఏ జరుగుతుందీ వాళ్ళకు గుర్తులేదు. వెంకమ్మ బాగా అలసి నిద్రపోయింది. దానయ్య కోడికునుకులోంచి లేచాడు. ఇల్లంతా నీరే. నీటిలో కళ్ళు నులుపుకుంటూ అవతలకి దడిచేడు. అంతా నీరు కప్పివుంది గాలి చెట్లను వంచేస్తుంది. వెంకమ్మకోసం యింట్లోకి చూచేడు. లేదు. ఏమీలేదు. ఎలాగోక్కటం తచ్చాడుతూ ఏమయిందో. తానొక అడుగువేసి ఎవరోన్ని పిలవబోయాడు. అడుగులు దుమికుపోయాయి. నల్లటి ప్రవాహం లాక్కుపోయింది. నుడిలో తిన్ని తిప్పింది. దానయ్య సర్వేంద్రియాలూ గా అన్ని ఇంద్రియాలూ మూసుకున్నాడు. పుట్టినప్పట్నుంచీ కష్టకాయులూ కాసేటట్లు ఎదురుచూస్తున్న మనవారసుడ్డుంచి ఆహ్వానించుకొని గోదావరి తల్లి తన దగ్గరకు వచ్చింది. ఆకలి దప్పులు, బానిస బ్రతుకు, మనక్షోభనుండి విముక్తిచేసి స్వర్గం చూపిస్తూ తనను గోదావరి తల్లి ఒడిలో తీసుకుంటున్నందుకు కృతజ్ఞతతో పరవశుడ్డి చేసేను. "నాకోసం ఇంతదూరం వచ్చేవా అమ్మా" అని.

గుణము లేనిచో డబ్బు వాపసు గ్యారంటీ
కె. వి. ఆర్. మూలవ్యాధి నివారిణి
11 రోజుల కోర్సు చాలును.
K. V. R Piles Cure
ట్రేడ్ మార్క్
ఖరీదు 5/- లు;
పెద్ద పాకెట్లన్నింటిలోను దొరకును
వివరములకు: కవిరాజ్ కొప్పుల వెంకట్రావు బి. యం.,
గొల్లప్రోలు, తూర్పు గోదావరిజిల్లా, సదరన్ రైల్వే.

బహిరంగ లేఖ

ధన్యశ్రీ

ఇది అందరికీ లేఖ - నా
మదిలో నాటినశోటాలు తీసి
ఆ నెత్తుటి తడి ఆరకముందే
వ్రాస్తున్నా నీ రక్తాక్షర లేఖ

ఈ దేశం నాది.
ఈ దేశంలో జనులంతా
నా అన్నలు, అక్కలు, సహజన్ములు
అందరూ ఏక కుటుంబీయులం.
కొందరు విడిపోయారు నానుండి
అధికారం, ఐశ్వర్యం, అంధత్వం
వారిలో రేకెత్తించాయి కల్మషాన్ని
నన్ను - నావారిని కొందరిని
వెలివేశారు వారు !

మేం చేసిన తప్పేమో తెలుసా ?
కాలే కడుపుకింత గంజి పోయమన్నాం
చేసే పనికి తగిన కూలీ ఇమ్మన్నాం
ఒక తల్లి బిడ్డలమైన మనలో
హెచ్చు తగ్గు లెందుకన్నాం !

ఆనాడు స్వాతంత్ర్య సమరంలో
మా రుధిరక్తంకూడా వారిది ఏరుకై
ఇనిగో ఇంకా ఆ గాయాల మచ్చలు
అంతగా త్యాగం చేసి సంపాదించిన స్వేచ్ఛ
ఇంకా మాదాకా రాలేదెందుకు ?

ముతక ఖద్దరు దురఖాల్లో దాచేసారెందుకు ?
లక్షాధికార్ల కార్ల జిల్లలో బంధించారు చూచారా ?

ఇదిగో నా చుట్టూ పోలీసు పహరా
అదిగో ఆ తట్టు మలబారు స్పెషల్
అడుగు కదల్చడానికి వీల్లేదు !

పరిపాలన పేరు మాత్రం ప్రజాస్వామ్యం
ఎందుకో ఈ మొసలి కన్నీట ప్రవాహం
నేను కట్టున్న పన్ను, చెల్లిస్తున్న శిస్తు
నాదాకా రావడంలేదు — కాని
బడ్జెటు మాత్రం డెఫిషిట్టు !
నేను పండిస్తున్న పంట
నా కంటబడటంలేదు — కాని
తిండిగింజలకుమాత్రం కరువు
బ్లాక్ మార్కెట్టు రేటు బరువు
నేను కట్టిన ఏడంతస్తులమేడ
నా కివ్వదు కాసంతైన నీడ
నేను చేతులు కాల్చుకొని చేసిన వంట
ఎన్నడూ తీర్చదు నా కడుపుమంట !
నేను మరలో నలిగి నేసిన తాను
ఓ నాడైనా చూసి పోలేదు నామేను
నా కొడుకు ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు
కాని ఎందుకో రాలేదు మెడికల్ కాలేజీ సీటు

మూడుతూర్లు బోల్తా కొట్టినట్టి
ఆయన కొడుక్కి వచ్చింది ఇంటర్వ్యూ లేకుండానే సీటు !
నేను బీటి నేలకై పెట్టిన అర్జీ
తిరిగొచ్చేసింది ఇంటూ మార్కుతో
కాని కాంగ్రెసు భూస్వామి కామయ్యగార్కి
అడక్కుండానే ఇచ్చారు అయిదెకరాల సుమి
అయినా నే నెవరితో చెప్పుకోను
చాలా పెద్దజాబు క్షమించండి ! !

నాలుక చుట్టూ విచ్చుకత్తులు
ఆకలిఅని అరిచేందుకు -